జిల్లా ప్రజలకు దసరా శుభకాంక్షలు

శేరి సుభాష్‌రెడ్డి, ఎమ్మెల్సీ

పద్మాదేవేందర్‌రెడ్డి

మెదక్ మున్సిపాలిటీ, అక్టోబర్ 11: చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా దసరా పండుగను జిల్లా ప్రజలు ఘనంగా జరుపుకోవాలని ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి కోరారు. దుర్గామాత ఆశీస్సులతో ప్రజలందరికీ శుభాలు కలగాలని కోరుకుంటూ శుక్రవారం వేర్వేరు ప్రకటనల్లో ఇరువురు శుభాకాంక్షలు తెలిపారు.

పాడ్చన్‌పల్లి పీహెచ్‌సీలో కలెక్టర్ తనిఖీ

పాడ్చన్‌పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ రాహుల్‌రాజ్

పాపన్నపేట, అక్టోబర్11: రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించాలని కలెక్టర్ రాహుల్ రాజ్ ఆదేశించారు. మండలంలోని పాడ్చన్‌పల్లి పీహెచ్‌సీ కేంద్రాన్ని ఆయన శుక్రవారం తనిఖీ చేశారు. దవాఖానకు వచ్చే రోగులకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించాలని, వ్యక్తిగత, పరిసరాల శుభ్రతపై వివరించాలని సూచించారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

రామాయంపేట, అక్టోబర్ 11: మండలంలోని కోనాపూర్ గ్రామానికి చెందిన బోడపట్ల పోచవ్వ ప్రైవేటు దవాఖానలో చికిత్స పొందుతున్నది. పీఏసీఎస్ డైరెక్టర్ మామిడి సిద్ధరాములు, కరికె విద్యాసాగర్ బాధితురాలి భర్తకు రూ.42వేలు పీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేశారు. కార్యక్రమంలో నందు మైపాల్‌రెడ్డి, గడ్డం సురేశ్, సతీశ్, తాడ్వాయి బీరయ్య ఉన్నారు.

సీజనల్ వ్యాధుల పై జాగ్రత్త వహించాలి

చిలిపిచెడ్, అక్టోబర్ 11: సీజనల్ వ్యాధులపై జాగ్రత్తగా ఉండాలని, పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని గ్రామ కార్యదర్శి తిరుపతి తెలిపారు. శుక్రవారం చిట్కుల్‌లో అంగన్‌వాడీ టీచర్లు, వైద్య సిబ్బందితో కలిసి పారిశుధ్యాన్ని పరిశీలించారు.

ఉపాధ్యాయులను వెంటనే రిలీవ్ చేయాలి

సుదర్శనమూర్తికి వినతిపత్రం అందజేస్తున్న తపస్ నాయకులు

మెదక్ మున్సిపాలిటీ, అక్టోబర్ 11: బదిలీ ఉపాధ్యాయులను వెంటనే రిలీవ్ చేయాలని, ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని తపస్ ఆధ్వర్యంలో విద్యాశాఖ అకడమిక్ మానిటరింగ్ అధికారి సుదర్శనమూర్తికి శుక్రవారం వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో తపస్ జిల్లా ప్రధాన కార్యదర్శి చల్ల లక్ష్మణ్, బాధ్యులు నర్సింలు, మార్గం రాజు, ఆంజనేయులు, దేవానంద్, సిద్ధిరాములు, నరేందర్, సత్యనారాయణ ఉన్నారు.

గ్రామదేవతలకు ఒడిబియ్యం

వెల్దుర్తి, అక్టోబర్ 11: దేవీశరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా వెల్దుర్తి వేంకటేశ్వర స్వామి ఆలయంలో దుర్గాభవానీ సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గా దేవి విగ్రహం వద్ద శుక్రవారం దుర్గామాత మాల ధారులు గ్రామదేవతలకు పట్టువస్త్రాలు, ఒడిబియ్యం పోసి మొక్కులు చెల్లించుకున్నారు. ఏటా ఎల్లమ్మ, పోచమ్మ, ముత్యాలమ్మ, దుర్గమ్మ, రాజరాజేశ్వరీ, మైసమ్మ, గంగమ్మలకు ఓడిబియ్యం సమర్పించి మొక్కులు చెల్లించుకుంటామన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. 9160900024 / 9640400073.

NT-331785-All

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

గూండాల్లా వ్యవహరిస్తున్న కాంగ్రెస్ శ్రేణులు

- చేతనైతే నిధులు తెచ్చి అభివృద్ధికి సహకరించాలి
- కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ ఆలస్యం
- తులం బంగారం ఊసెత్తని కాంగ్రెస్
- నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి



నర్సాపూర్‌లో కల్యాణలక్ష్మి చెక్కు అందిస్తున్న ఎమ్మెల్యే



వెల్దుర్తి: మాట్లాడుతున్న ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి

వెల్దుర్తి, అక్టోబర్ 11: పేద కుటుంబాలకు యువతుల వివాహాలు భారం కాకూడదని, వారికి ఆర్థికంగా అండగా నిలవాలనే లక్ష్యంతో కేసీఆర్ తీసుకొచ్చిన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకంపై కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తున్నదని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి అన్నారు. వెల్దుర్తి, మాసాయిపేట మండలాలకు చెందిన లబ్ధిదారులకు చెక్కులను శుక్రవారం వెల్దుర్తి ఎంపీడీవో కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అధికారిక కార్యక్రమాలకు వచ్చి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు గూండాల్లా వ్యవహరిస్తూ కార్యక్రమాలను అడ్డుకోవడం మంచి పద్ధతి కాదని ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి అన్నారు. వెల్దుర్తిలో కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని అడ్డుకుని ఏం మాట్లాడాలో కూడా శాసించే పరిస్థితులు రావడం దురదృష్టకరమన్నారు. కల్యాణలక్ష్మి చెక్కులు వచ్చినా ఇవ్వడం కాంగ్రెస్ నాయకులకు ఇష్టం లేదన్నారు. కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు ఆలస్యంగా వస్తున్నాయని, వచ్చిన చెక్కులనూ లబ్ధిదారులకు ఇవ్వకుండా కాంగ్రెస్ నాయకులు కాలయాపన చేస్తున్నారని మండిపడ్డారు. చెక్కులు వచ్చి రోజులు గడుస్తున్నా ఇవ్వకపోవడంపై తాను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పండగకైనా ఇస్తే ఆర్థిక వెసులుబాటు కలుగుతుందని చెప్పడంతో చెక్కులు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. బీఆర్ఎస్ హయాంలో ఇచ్చిన నగదునే కొనసాగిస్తున్న కాంగ్రెస్ హామీనిచ్చిన తులం బంగారం పథకం అమలు చేయడంలేదన్నారు. ఆరు గ్యారెంటీలను అమలు చేశామని చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఏయే పథకాలు అమలు చేసిందో ఒక్కసారి చూసుకోవాలన్నారు. ప్రభుత్వ పథకాలపై మాట్లాడుతున్న సమయంతో కార్యాలయం బయట ఉన్న కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే ప్రసంగానికి అడ్డుపడ్డారు. ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అక్కడకు చేరుకున్న అదనపు ఏఆర్, స్థానిక పోలీసులు కాంగ్రెస్ నాయకులను కార్యాలయంలోని వెళ్లకుండా అడ్డుకున్నారు. కార్యక్రమంలో వెల్దుర్తి, మాసాయిపేట తహసీల్దార్లు కృష్ణ, జ్ఞానజ్యోతి, ఆర్ఐలు జయభరత్‌రెడ్డి, ధన్‌సింగ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు భూపాల్‌రెడ్డి, నాయకులు మోహన్‌రెడ్డి, రమేశ్‌గౌడ్, ప్రతాప్‌రెడ్డి, చంద్రాగౌడ్, అశోక్‌గౌడ్, నర్సింలు, సత్యనారాయణగౌడ్, శ్రీనివాస్ ఉన్నారు.

హామీలు అమలుచేయాలి

నర్సాపూర్, అక్టోబర్ 11: కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలుచేయాలని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి అన్నారు. నర్సాపూర్ రైతువేదికలో ఆమె లబ్ధిదారులకు రూ.81 లక్షల, 9 వేల 3 వందల 96 విలువగల కల్యాణలక్ష్మి చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కల్యాణలక్ష్మితో పాటు తులం బంగారం ఇవ్వాలన్నారు. ఆడపడుచులకు దసరా కానుకగా బతుకమ్మ చీరలకు బదులుగా ఇస్తానన్న రూ.500 పండుగ తర్వాతైనా ఇవ్వాలన్నారు. అనంతరం సీఎంఆర్ఎఫ్ నుంచి ఆరుగురికి రూ.2 లక్షల 49 వేలు అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అశోక్ గౌడ్, వైస్ చైర్మన్ నయూమొద్దీన్, నాయకులు చంద్రాగౌడ్, మన్సూర్, మాజీ జడ్పీటీసీ బాబ్యా నాయక్, సత్యం గౌడ్, షేక్ హుస్సేన్, కౌన్సిలర్లు, మాజీ సర్పంచులు, జితేందర్ రెడ్డి, కరుణాకర్, సామ్యా నాయక్, బిక్యా నాయక్ పాల్గొన్నారు.

శివ్వంపేటలో కల్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ

శివ్వంపేట, అక్టోబర్ 11: శివంపేటలోని రైతు వేదికలో మండలంలోని 57 మంది లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ చంద్రగౌడ్, జడ్పీ కో ఆప్షన్ మాజీ సభ్యులు మన్సూర్, పీఏసీఎస్ చైర్మన్ వెంకటరామిరెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, డిప్యూటీ తహసీల్దార్ షఫీ యోద్దీన్, మండల బీఆర్ఎస్ నాయకులు, లబ్ధిదారులు ఉన్నారు. అనంతరం శివ్వంపేట ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు బొడ్డు రవిని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి పరామర్శించారు. రవి ఇంటికి వెళ్లి ఆయన ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు.

శివ్వంపేటలో చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

మహిషాసురమర్దినిగా దుర్గాదేవి

శివ్వంపేట: బగలాముఖి అమ్మవారి పల్లకీ సేవలో పాల్గొన్న ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి

పాపన్నపేట: ఏడుపాయల్లోని గోకుల్‌షెడ్‌లో పూజలు అందుకుంటున్న వనదుర్గామాత

కౌడిపల్లి: వెంకటరావుపేటలో దుర్గా భవానీ మాతకు పూజలు చేస్తున్న ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి.

- బగలాముఖి ఆలయంలో నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి ప్రత్యేక పూజలు
- ఘనంగా దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు
- ఏడుపాయల్లో సిద్ధిరాత్రి దేవిగా వనదుర్గామాత
- వనదుర్గను దర్శించుకున్న కలెక్టర్ రాహుల్‌రాజ్
- రాష్ట్ర పాఠశాల డైరక్టర్ కృష్ణారావు,మాజీ ఎమ్మెల్యే శశిధర్ రెడ్డి

రామాయంపేటలో..

మెదక్ మండలంలో..

చిన్నశంకరంపేట, చిలిపిచెడ్‌లో

చేగుంటలో పూజలు చేస్తున్న భక్తులు

అమ్మవారు మహిషాసురమర్దిని అవతారంలో శుక్రవారం భక్తులకు దర్శనమిచ్చారు. జిల్లా వ్యాప్తంగా దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నారు. అమ్మవారి మండపాల వద్ద భక్తులు పెద్దఎత్తున తరలివెళ్లి ప్రత్యేక పూజలు చేస్తున్నారు. కొన్ని గ్రామాల్లో దుర్గామాత విగ్రహం ఎదుట హోమాలు చేశారు. మరికొన్ని గ్రామాల్లో దేవికి ఒడిబియ్యం పోశారు. మహిళలంతా కలిసి పట్టువస్త్రాలు సమర్పించి, కుంకుమార్చనలు చేసి, మొక్కులు చెల్లించుకున్నారు. చిట్కుల్ చాముండేశ్వరీ ఆలయంలో నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. తొమ్మిదో రోజు బగలాముఖీ శక్తిపీఠంలో దేవీ శరన్నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా అమ్మవారి మహా పూజల్లో నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. మరికొన్ని చోట్ల అమ్మవారికి గాజులతో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులు అన్నదానం చేశారు.

దసరా ఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తి

శనివారం జిల్లా వ్యాప్తంగా నిర్వహించనున్న దసరా పండుగకు ఏర్పాట్లు అన్ని పూర్తి చేశారు. తొమ్మిది రోజుల పాటు అమ్మవారిని రోజుకొక అలంకారంలో పూజించిన తర్వాత విజయదశమి జరుపుకోవడం ఆనవాయితీ. కొన్ని ఆలయాల వద్ద జంబి కోసం ఏర్పాట్లు చేశార. దేవాలయాలకు విద్యుత్ దీపాలు వేశారు.

నిజాంపేటలో..

మెదక్‌లో వేడుకలకు ముస్తాబైన ఆలయం

నిజాంపేటలో..

శివ్వంపేటలో ఎమ్మెల్యే సునీతారెడ్డి

మెదక్‌రూరల్: మాచవరంలో అమ్మవారికి గాజులతో కుంకుమార్చనలు, ప్రత్యేక పూజలు చేస్తున్న భక్తులు

నిజాంపేట: నార్లాపూర్‌లో అమ్మవారిని పూజిస్తున్న మాజీ సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు అమరసేనారెడ్డి

పెద్దశంకరంపేటలో దుర్గామాత విగ్రహం వద్ద కుంకుమార్చన చేస్తున్న మహిళలు

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

అస్సెట్ రికవరీ శాఖ

249/3RT, మొదటి అంతస్తు, S.R. నగర్ మెయిన్ రోడ్, హైదరాబాద్-500038

ఇ-వేలం అమ్మకం ప్రకటన

(సెక్యూరిటీ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ 8(6)కు నిబంధన చూడండి)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)కు నిబంధనతో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన.

దిగువ తెలిపిన రుణగ్రహీత(లు) మరియు హామీదారు (లు) నుండి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు దిగువ తెలిపిన బకాయిలు రాబట్టుకొనుట కొరకు సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టిన/చార్జ్ చేసిన, **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** (సెక్యూర్డ్ క్రెడిటార్) అధీకృత అధికారిచే లాంఛనప్రాయ/భౌతిక స్వాధీనం చేసుకోబడిన దిగువ వివరించిన స్థిరాస్తి **"ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అదే"** ప్రాతిపదికన దిగువ తెలిపిన తేదీన విక్రయించబడుతుందని సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా రుణగ్రహీత/లు మరియు హామీదారు/లకు ఇందుమూలముగా తెలియజేయడమైనది. రిజర్వు ధర, బయానా దిగువ తెలియజేయబడినవి:

రుణగ్రహీత/తనఖాదారు పేరు మరియు చిరునామా: 1. శ్రీ చైతన్య ఇండస్ట్రీస్ ప్రాతినిధ్యం వహిస్తున్న వారు దాని మేనేజింగ్ పార్ట్‌నర్ శ్రీ వనపర్తి వెంకటేశం, సర్వే నెం.268, మసాయిపేట్ గ్రామం, ఎల్దుర్తి మండలం, మెదక్ జిల్లా-502255, హామీదారు/తనఖాదారు/పార్ట్‌నర్స్: మేనేజింగ్ పార్ట్‌నర్: **2. శ్రీ వనపర్తి వెంకటేశం తండ్రి శ్రీ రామచంద్రయ్య, నివాసం:** ఇం.నెం.1-3-71/9/1, భారత్ గ్యాస్ ఎదురుగా, ఫతేనగర్, మెదక్ టౌన్ జిల్లా మెదక్, టిఎస్-502110, **3. శ్రీ నాచారం రమేష్ తండ్రి శ్రీ వెంకట కృష్ణ నివాసం:** ఇం.నెం. 2-5-40, బిగ్ బజార్ లొకాలిటి, మెదక్ టౌన్ మరియుజిల్లా-502110, **4. శ్రీ యర్రమల్లి సుధాకర్ తండ్రి శ్రీ అంజయ్య, నివాసం:** ఇం.నెం.3-8-12, బుస గడ్డ లొకాలిటి, మెదక్ టౌన్ మరియు జిల్లా, టిఎస్-502110.

స్థిర సెక్యూర్డ్ ఆస్తిని విక్రయించుట ద్వారా రాబట్టుకోవలసిన సెక్యూర్డ్ రుణం: **30.09.2024 నాటికి రూ. 4,86,36,979.32 పై. మరియు తదుపరి వడ్డీ, వ్యయాలు మరియు ఖర్చులు.**

విక్రయించబడు స్థిర సెక్యూర్డ్ ఆస్తుల వివరణ

ఆస్తి నెం.1) మసాయిపేట్ గ్రామం, ఎల్దుర్తి మండలం, మెదక్ జిల్లా-502335 పట్ట గల, 1.30 ఎకరాలు విస్తీర్ణం సర్వే నెం.268లో శ్రీ చైతన్య ఇండస్ట్రీస్‌కు చెందిన ఫ్యాక్టరీ భూమి, ప్లాంట్ మరియు మెషినరీ, **సరిహద్దులు:** ఉత్తరం: చందాయిపేట్ రోడ్; దక్షిణం: సిహెచ్ సిద్దిరాములు మరియు ఇతరుల వ్యవసాయ భూమి, తూర్పు: మానిక్ రెడ్డి వ్యవసాయ భూమి, పడమర: నెషనల్ హైవే రోడ్ నం.7,

రిజిస్టర్డ్ డీడ్ కన్వేయన్స్ 752/2008, తేదీ: 12-03-2008, ఎస్ఆర్ఓ మెదక్.

గూగుల్ కో-ఆర్డినేట్స్: 17.911510, 78.463780

రిజర్వు ధర: రూ. 2,51,00,000/- బయానా: రూ 25,10,000/- బిడ్ పెంపుదల: రూ. 2,51,000/-

తేదీ: 10-10-2024 తదుపరి వివరాలు కొరకు సంప్రదించండి: 9000047286

ఇ-వేలం తేది మరియు సమయం: 29-10-2024, మ॥ 12.00 గం. మరియు సా॥ 5.00 గం. మధ్య (10 నిమిషాల అపరిమిత ఆటో ఎక్స్‌టెన్షన్స్‌తో). ఇ-వేలం వెబ్‌సైట్- https://ebkray.in

బయానా డాఖలు కొరకు ఆఖరి తేది ఇ-వేలం సమయం వరకు

మొబైల్ నం. మరియు ఎలెక్ట్రానిక్ ఇ-మెయిల్ ID ఉపయోగించి **https://ebkray.in** లో రిజిస్టర్ అవ్వండి. రిజిస్ట్రేషన్ మరియు లాగిన్ మరియు బిడింగ్ రూల్స్ కొరకు **https://ebkray.in** యొక్క హోం పేజీలో ఏర్పాటు చేసిన బయ్యర్ మ్యానువల్ లింక్‌ను దర్శించండి. విచారణల కొరకు సంప్రదించండి: 8291220220 ఇ-మెయిల్ **ID support.ebkray@psballiance.com.** ఇ-వేలం అమ్మకం ప్రొసీడింగ్స్‌లో పాల్గొనుటకు మరియు వారి బిడ్లను దాఖలు చేసేముందు వేలం అమ్మకం యొక్క సవివరమైన నియమనిబంధనల కొరకు బిడ్డరు వెబ్‌సైట్ **https://www.unionbankofindia.co.in/auction-property/view-auction-property.aspx** మరియు **www.unionbankofindia.co.in** ను చూడవలసిందిగా బిడ్డర్లకు సూచించడమైనది. గెలుపొందిన బిడ్డరు ఇ-బిడ్డింగ్ ప్రక్రియ ముగిసిన తరువాత ఇ-మెయిల్ ద్వారా తెలియజేయబడును. ఆసక్తిగల బిడ్డరు సంప్రదించగలరు: అధీకృత అధికారి, 249/3RT, 1వ అంతస్తు మెయిన్ రోడ్డు SR నగర్, హైదరాబాద్ - 500038, తెలంగాణ. మొబైల్ నం.7702398606.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)/ రూల్ 9(1) క్రింద పట్టబద్ధ 15 రోజుల అమ్మకం ప్రకటన

పైన తెలిపిన తేదీన ఇ-వేలం అమ్మకం నిర్వహించుట గురించి సదరు రుణం యొక్క రుణగ్రహీత/లు మరియు హామీదారు/లకు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)/రూల్ 9(1) క్రింద నోటీసుగా కూడా దీనిని పరిగణించవలెను.

ప్రదేశం: హైదరాబాద్ అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ శాఖ.

అంతర్రాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్

- చిన్నశంకరంపేట పోలీస్‌స్టేషన్‌లో వివరాలు వెల్లడించిన ఎస్పీ ఉదయ్‌కుమార్‌రెడ్డి

పోలీసులు స్వాధీనం చేసుకున్న ఆభరణాలు



మాట్లాడుతున్న ఎస్పీ ఉదయ్‌కుమార్‌రెడ్డి

చిన్నశంకరంపేట, అక్టోబర్ 11: ఆలయాలే లక్ష్యంగా నెల రోజులుగా వరుస చోరీలకు పాల్పడుతున్న అంతర్రాష్ట్ర దొంగల ముఠాను శుక్రవారం పోలీసులు పట్టుకున్నారు. ఎస్పీ ఉదయ్‌కుమార్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. ఎస్సై నారాయణగౌడ్ తన సిబ్బందితో కలసి గవ్వలపల్లి చౌరస్తాలో వాహనాలు తనిఖీ చేస్తున్నారు. మహారాష్ట్ర పార్సింగ్‌తో ఉన్న ఎంహెచ్ 26వి2578 టాటా మాజిక్ కారులో అనుమానాస్పదంగా వెళ్తున్న ముగ్గురిని గుర్తించి, కారును ఆపారు. వారు పోలీసుల నుంచి తప్పించుకుని పరారయ్యారు. ఎస్సై సిబ్బందితో కారును వెంబడించి పట్టుకుని, తనిఖీ చేయగా డిక్కీలో ఇనుప రాడ్డు, ఆలయాల్లో చోరీ చేసిన నగలను గుర్తించారు. నిందితులు మహారాష్ట్ర నాందేడ్‌కు చెందిన ముఠాగా అస్లాంఖాన్, షేక్ ఇలియాస్, షేక్ సమీర్‌లుగా గుర్తించారు. గతంలో వీరు ఆలయాల్లో చోరీలకు పాల్పడినవారేనన్నారు. కామారెడ్డి జిల్లా గోపాల్‌పేట గ్రామంలోని రామాలయం గుడి, మెదక్ జిల్లా హవేళీఘనపూర్ మండలంలోని పోచమ్మరాల్ తండాలో తాళం వేసిన ఇంటిలోకి చొరబడి బంగారం, వెండి వస్తువులు, అక్కడి నుంచి చిన్నశంకరంపేట మండలం కొర్విపల్లిలోని దుర్గామాత ఆలయంలో అమ్మవారి కిరీటం, శరగోపం, ఇత్తడి వస్తువులు, చేగుంట మండలం చందాయిపేట హనుమాన్ ఆలయంలో వెండి, ఇత్తడి వస్తువులు ఎత్తుకెళ్లారు. చోర్యాల లోని గిఫ్ట్ ఆర్టికల్ దుకాణం తాళం పగుల గొట్టి రూ.50వేల నగదును దొంగలించారు. వీరి వద్దనుంచి రూ.5.50 లక్షల విలువ చేసే 51 గ్రాముల బంగారు ఆభరణాలు, 1.8 కేజీల వెండి ఆభరణాలు, నగదు రూ.13,700, మూడు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. వీరిని రిమాండ్‌కు తరలించినట్లు ఎస్పీ తెలిపారు. సమావేశంలో తూప్రాన్ డీఎస్పీ వెంకట్‌రెడ్డి, రామాయంపేట సీఐ వెంకటరాజాగౌడ్ పాల్గొన్నారు. అంతర్రాష్ట్ర దొంగల ముఠాను పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన చిన్నశంకరంపేట ఎస్సై నారాయణగౌడ్, కానిస్టేబుళ్లు రాజశేఖర్, భాస్కర్‌ను ఎస్పీ అభినందించారు.

ఉపాధ్యాయ ఉద్యోగం సాధించిన వెల్దుర్తి పట్టణానికి చెందిన రవీందర్‌ను సన్మానిస్తున్న సీఐ మధుసూదన్‌గౌడ్, నాయకులు

రామాయంపేట మండలంలోని గొల్పర్తిలో టీచర్ ఉద్యోగం పొందిన రొయ్యల రాజుకు సన్మానం చేస్తున్న గ్రామస్తులు

నేడు జూనియర్ కళాశాలలో రావణ దహనం

మెదక్ మున్సిపాలిటీ, అక్టోబర్ 11: దసరాను పురస్కరించుకుని దసరా ఉత్సవ కమిటీ, పురపాలక సంఘం ఆధ్వర్యంలో జూనియర్ కళాశాల మైదానంలో శనివారం రావణ దహనం నిర్వహించనున్నారు. శుక్రవారం ఉత్సవ ఏర్పాట్లను మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, ఉత్సవ కమిటీ సభ్యులు పరిశీలించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే రోహిత్‌రావు, కలెక్టర్ రాహుల్‌రాజ్, ఎస్పీ ఉదయ్‌కుమార్ హాజరు కానున్నట్లు తెలిపారు.

ఏడుపాయల్లో చోరీకి పాల్పడిన దుండగుల గుర్తింపు

పాపన్నపేట,అక్టోబర్11: ఏడుపాయల్లో దొంగతనానికి పాల్పడిన వ్యక్తి పాపన్నపేట మండల మిన్‌పూర్ వాసితో పాటు మరో ముగ్గురిని పోలీసులు గుర్తించారు. ఆంధ్ర ప్రాంతానికి చెందిన మరో ముగ్గురితో కలిసి ఈ చోరీకి పాల్పడ్డట్లు పోలీసులు తెలిపారు. వారిపై పీటీ వారంట్ తీసుకొచ్చేందుకు యత్నిస్తున్నారు. ఆగస్టు 9న దుర్గమ్మ ఆలయంలోకి చొరబడి రెండు హుండీలు ఎత్తుకెళ్లారు. సిద్దిపేట జిల్లా వర్గల్ సరస్వతీ ఆలయంలోనూ ఈ ముఠా చోరీకి పాల్పడ్డట్లు గుర్తించారు. పాపన్నపేట ఎస్సై శ్రీనివాస్‌గౌడ్‌ను వివరణ కోరగా పీటీ వారెంట్‌పై తీసుకొచ్చి విచారణ చేస్తామని తెలిపారు.

గెలుపోటములు సహజం

చిలిపిచెడ్, అక్టోబర్ 11: క్రీడాకారులకు గెలుపోటములు సహజమని, యువత క్రీడాస్ఫూర్తితో పోటీపడాలని బీఆర్ఎస్ నాయకుడు, మాజీ సర్పంచ్ మధుసూదన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని గంగారం గ్రామంలో జీపీఎల్-2 మాల సంఘం ఆధ్వర్యంలో క్రీడా పోటీలు నిర్వహించారు. అనంతరం ఆయన సొంత డబ్బులతో క్రికెట్ టోర్నీలో గెలిచిన క్రీడాకారులకు రూ.11,500, రూ.5500లు అందజేశారు.

గంజాయి తరలిస్తే కఠిన చర్యలు



రామాయంపేట, అక్టోబర్ 11: గంజాయి, నాటుసారా తదితర మత్తు పదార్థాలను తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ ఎస్సై విజయ్ సిద్ధార్థ హెచ్చరించారు. శుక్రవారం పట్టణ శివారులోని అక్కన్నపేట బ్రిడ్జి వద్ద సిబ్బందితో తనిఖీలు చేపట్టారు. మెదక్, హైదరాబాద్, నిజామాబాద్ వెళ్లే వాహనాలు కార్ల డిక్కీల్లో, ఆటోలు నిలిపి తనిఖీలు చేశారు.

పీఆర్టీయూ మహిళా జిల్లా ఉపాధ్యక్షురాలిగా సంతోషి

మెదక్ మున్సిపాలిటీ, అక్టోబర్11: పీఆర్టీయూ మహిళా విభాగం జిల్లా ఉపాధ్యక్షురాలిగా సంతోషిని నియామిస్తూ జిల్లా అధ్యక్షుడు సుంకరి కృష్ణ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు.

వర్షానికి నేలకొ